నేటి దినపత్రిక
17 వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,15 మే 2024


# ఎన్‌డిఏ కూటమి గెలుపు ఖాయం - ఎంపి అభ్యర్థి పుట్టా మహేష్



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ఏలూరు ఎంపీ అభ్యర్థిగా నేను గెలవడం ఖాయం అని పుట్టా మహేష్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం చిన్న వెంకన్న ఆలయానికి విచ్చేసిన ఆయన స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.ఆలయ ముఖ మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు పలికి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన వైష్ణవి ఫంక్షన్ హాల్ వద్ద విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం చేసే అరాచకాలపై వ్యతిరేకత తోనే అత్యధిక ఓట్లు పోల్ అయ్యాయని వేరువేరు ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన ఓటర్లు తమ ఓటు హక్కును ఆయుధముగా ఉపయోగించారని అత్యధిక మెజార్టీతో కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఓటు హక్కు ఉపయోగించుకున్న ఓటర్లకు, టిడిపి, జనసేన, బిజెపి, నాయకులకు, కార్యకర్తలకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుంకువల్లి బ్రహ్మయ్య, నందిగమ బాబి,మండల వాణిజ్య సెల్ అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, బీసీ నాయకులు కూరాకుల బుజ్జి, రేవూరి వెంకటేశ్వరరావు, తదితరులు వున్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌లకు చేరుకున్న ఈవీఎంలు

## - మూడంచెల భద్రతా ఏర్పాట్లు - జిల్లా కలెక్టర్ వెల్లడి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసిందని, ఈవీఎం లను మూడంచెల భద్రత వ్యవస్థల మధ్య భద్రపరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. జిల్లాలో సోమవారం ఏలూరు పార్లమెంట్, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతవాతావరణంలో నిర్వహించడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియ ముగించుకుని ఏలూరులోని సర్. సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీకి చేరుకున్న పోలింగ్ సిబ్బంది స్ట్రాంగ్ రూమ్ లలో ఈవీఎం లను భద్రపరిచే కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం వరకు జిల్లా కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలో 83.4 శాతం ఓట్లు పోలయ్యాయన్నారు. కొన్ని ప్రాంతాలలో సోమవారం సాయంత్రం 6 లోపున పోలింగ్ స్టేషన్‌లో ఉన్న ఓటర్లందరికీ ఓటు హక్కు కల్పించామని, రాత్రి వరకు పోలింగ్ పోలింగ్ జరిగిందన్నారు. అనంతరం ఆయా ప్రాంతాల నుండి సిబ్బంది ఈవీఎంలను తీసుకుని వచ్చి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచే కార్యక్రమం మంగళవారం ఉదయం వరకు జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర పారా మిలట్రీ భద్రతా బలగాలు భద్రతలో ఉంటాయన్నారు. రెండవ అంచెలో రాష్ట్ర రిజర్వ్ భద్రతా దళాలు,



3వ అంచెలో స్థానిక పోలీస్ ఫోర్స్ భద్రత అందిస్తాయన్నారు. వివిధ పార్టీల ప్రతినిధులు కూడా పరిశీలించవచ్చన్నారు.జూన్ 4వ తేదీన ఏలూరు లోని సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఏ రామన్ , జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఐటిడిఏ పిఓ యం.సూర్య తేజ ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవీఎంలు నిక్షిప్తం

## - జిల్లాలో 82.60 శాతం పోలింగ్ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**భీమవరం,మేజర్‌న్యూస్:** సాధారణ పరిశీలకులు ఎం.దీప, యల్.నిర్మల్ రాజ్ క్షేత్రస్థాయిలో పోలింగ్‌ను పరిశీలించడంతోపాటు,ఈవీయంలు స్ట్రాంగ్ రూమ్‌లో ఉంచి సీల్ చేసే వరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పూర్తి పర్యవేక్షణ చేశారు. జిల్లా మొత్తం 14,72, 928 మంది ఓటర్లకు గాను 12,16,667 మందితమఓటు హక్కును వినియోగించుకోవడంతో జిల్లాలో 82.60 శాతం పోలింగ్ నమోదయింది. నియోజకవర్గాల వారీగా ఆచంట 82.80 శాతం,పాలకొల్లు 82.28 శాతం, నరసాపురం 84.38 శాతం, భీమవరం 79.35 శాతం, ఉండి 86.20 శాతం, తణుకు 82.16 శాతం, తాడేపల్లిగూడెం 81.60 శాతం పోలింగ్ నమోదయింది. జిల్లాలో అత్యధికంగా ఉండి నియోజకవర్గంలో86.20 శాతం నమోదు కాగా, కొంచెం స్వల్పంగా భీమవరం నియోజకవర్గంలో 79.35 శాతం ఓటింగ్ నమోదయింది. పోలింగ్ స్టేషన్ విధుల్లో పాల్గొన్న సిబ్బందిని భోజనం చేశారా,బాగా పని చేశారు. అని ప్రతి ఒక్కరిని పలకరించడం జరిగింది. ఎన్నికల పక్రియలో ఎటువంటి సంఘటనలు జరగకుండా,బాగా పనిచేసి సజావుగా పోలింగ్ నిర్వహించిన జిల్లా జాయింటు కలెక్టర్, ఉండి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగు అధికారి సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఏపీ టూరిజం జె.డి మరియు ఆచంట నియోజకవర్గం రిటర్నింగు అధికారి వి.స్వామి నాయుడు, కెఆర్‌సి డిప్యూటీకలెక్టరు,పాలకొల్లురిటర్నింగ్‌అధికారి బి.శివన్నారాయణ



రెడ్డి, నరసాపురం ఆర్డీవో ,రిటర్నింగ్ అధికారి యం.అచ్యుత అంబరీష్, భీమవరం ఆర్డీవో ,రిటర్నింగ్ అధికారి కె.శ్రీనివాసులు రాజు, తణుకు మున్సిపల్ కమిషనర్ ,రిటర్నింగ్ అధికారి బి.వెంకట రమణ, తాడేపల్లిగూడెం ఆర్డీవో ,రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య ,జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు,ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ ఎం.సన్యాసిరావులనులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# పోలింగు ప్రక్రియ దస్త్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్:** బివి రాజు ఫౌండేషను బి.సీతా పాలిటెక్నిక్ కాలేజీలో మంగళవారం పాలకొల్లు నియోజకవర్గం సంబంధించిన పోలింగు ప్రక్రియ దస్త్రాలను సాధారణ పరిశీలకులు ఎం.దీప సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్క్రూటీని చేశారు. ఓటర్లు సంతకాలు చేసిన రిజిస్టర్లను పరిశీలించి,ఫోటో గుర్తింపు కార్డుపై ఎంతమంది ఓటు వేశారు, ఇతర ఐడి కార్డులు చూపించి ఎంతమంది ఓటు వేశారని ఆమె పరిశీలించారు.పోలింగుకుసంబంధించినపివోలు,ఎపివోలు లేఖలను ఆమెకు క్షుణ్ణంగా పరిశీలించారు.పాలకొల్లు నియోజకవర్గంలోని 40 పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన దస్త్రాలను, పివోలు, ఎపివోలు లేఖలను పరిశీలించి, రిటర్నింగ్ అధికారిని కొన్ని వివరాలనుసాధారణ పరిశీలకులు ఎం.దీప అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గం కెఆర్ సి డిప్యూటీ కలెక్టరు, పాలకొల్లు నియోజక వర్గం ఆర్వో బి.శివనారాయణ రెడ్డి, లైజన్ ఆఫీసరు ఎ.వి.అప్పారావు, డిప్యూటీ తహాశీల్దారు, టెక్నికల్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# రిజర్వ్ ఈవీఎం వెహికల్‌పై గందరగోళ పరిస్థితి

## - వాస్తవ పరిస్థితిని వివరించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను వివరించి అనుమానాలను నివృత్తి చేయడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఈవీఎం వెహికల్ దారి మధ్యలో ఆగిందని, ఈ విషయమై ఒక వ్యక్తి వీడియో తీసి వ్యాప్తి చేయడంతో ఎస్ఆర్‌కెఆర్ గేట్ వద్ద ఒక పార్టీ అభిమానులు ఆందోళనతో గుమిగూడగా కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ నుండి ఎన్నికల పోలింగ్ మోనిటర్ చేస్తున్నజిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని తెలుసుకుని హుటాహుటిన ఎస్ఆర్‌కెఆర్ కాలేజీ వద్దకు చేరుకునిఆవాహనంరిజర్వు ఈవీఎంలకు సంబంధించిందని, ప్రతి పోలింగ్ స్టేషన్ కు రెండు,మూడు రిజర్వుడ్ ఈవెన్ లను పంపడం జరుగుతుందని, వాటిని తీసుకుని వచ్చే వెహికల్ మాత్రమేనని, పోలింగ్‌కు వినియోగించిన ఈవీఎంలను తీసుకువచ్చే వెహికల్‌కాదనిస్పష్టంచేయడంతోగందరగోళపరిస్థితి సద్దుమణిగింది.

# ఎన్నికల్లో తన వెంట ఉన్న వ్యక్తి ఆకస్మిక మృతి విచారకరం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో నాకు మద్దతు ఇచ్చిన, ప్రచారం చేసిన లక్ష్మణ్ అనే వ్యక్తి ఆకస్మిక మరణం నన్ను తీవ్రంగా కలచివేసిందని మాజీ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నానని వివరించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని కలవపూడి శివ తెలిపారు.

# నర్సాపురం పార్లమెంట్ పరిధిలో 82.60 శాతం పోలింగ్

**నరసాపురం,మేజర్‌న్యూస్:** నరసాపురం పార్లమెంట్ పరిధిలో నరసాపురం, ఆచంట, పాలకొల్లు, తాడేపల్లి గూడెం, భీమవరం, తణుకు, ఉండి నియోజకవర్గాల్లో సోమవారం జరిగిన ఎన్నికల్లో 82.60 శాతం పోలింగ్ నమోదయింది. ఉండి నియోజకవర్గంలో అత్యధికంగా 86.20 శాతం నమోదు కాగా, భీమవరం నియోజక వర్గంలో అత్యల్పంగా 79.35 శాతం నమోదయింది. పార్లమెంటు పరిధిలోనిఏడునియోజకవర్గాల్లో భీమవరం లోనే తక్కువ శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 7 నియోజకవర్గాల్లో 14 లక్షల 72 వేల 923ఓట్లు ఉండగా,12 లక్షల16వేల 667 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆచంట నియోజకవర్గంలో 1,80,017మంది ఓటర్లు ఉండగా,1,49,048 మంది ఓటు హక్కు వినియోగించుకు న్నారు. 82.80 శాతంనమోదయింది. పాలకొల్లు నియోజకవర్గంలో 1,95,057 మంది ఓటర్లు ఉండగా,1,60,409 మంది ఓట్లు వేశారు.82.28 శాతం




నమోదయింది. నరసాపురం అసెంబ్లీ పరిధిలో 1,70,448 మంది ఓటర్లుఉండగా,1,43,825మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఇక్కడ 84.38 శాతంనమోదయింది.భీమవరం నియోజక వర్గంలో 2,53,116మందిఓటర్లు ఉండగా, 2,00,857 మంది ఓట్లు వేశారు. భీమవరంలో 79.35 శాతం నమోదయింది. ఉండిలో 2,24,725 మంది ఓటర్లు ఉండగా,1,93,722 ఓటు హక్కు వినియోగించుకున్నారు. పార్లమెంట్ పరిధిలోని7 నియోజక వర్గాల్లో అత్యధికంగా86.20 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. తణుకులో 2,34,575 మంది ఓటర్లు ఉండగా,1,92,736 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.82.16 శాతం నమోదయింది. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో2,14,985 మంది ఓటర్లు ఉండగా,1,75,990మందిఓట్లు వేశారు.81.60 శాతం నమోదయింది.

# పోలింగ్ కేంద్రాల వద్ద కిరాయి మనుషులతో జనసేన అల్లర్లు

## - ధర్మమే గెలుస్తుంది - వైసీపీదే విజయం
## - ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రిక సమావేశంలోరాష్ట్రఉప ముఖ్యమంత్రి కొట్టు సత్య నారాయణ మాట్లాడారు. నిన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ధన్యవాదాలు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజలకు ఎవరికి ఓటు వెయ్యా లో తెలుసు అని అన్నారు. కూటమి అభ్యర్థి రౌడీలను పోలింగ్ కేంద్రాల దగ్గర పెట్టాడు. ఒకవేళ కూటమి గెలిస్తే ఇలాగే రౌడీయిజం చేస్తారనిప్రజలు మాట్లాడుకుంటున్నారు. తాడేపల్లిగూడెంలో శాంతిభద్రతలు ఉండవు అని జనసేనపై విరుచుకుపడ్డారు.ఈ ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరిగిన ఎన్నికలు. కొట్టు సత్యనారాయణ ఒక్కడే వెయ్యి మందితో సమానం - నేను ఉన్నంతకాలం రౌడీలు, గూండాలు ఆటలు సాగనివ్వను. అధర్మాన్ని నమ్ముకున్న ఎవరికైనా శిక్ష



తప్పదని ఈ ఎన్నికల్లో ధర్మం గెలుస్తుందని అన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ పెద్ద మెజార్టీ తో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అప్పర వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం నాయుడు, యువనేత నిమ్మల నాని,గొర్రెలశ్రీను,జగజీవన్,ముప్పిడి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు

## - దేశం నేత నాయుడు



**నరసాపురం,మేజర్‌న్యూస్:** సార్వత్రికఎన్నికలలోరాష్ట్ర ప్రజలుతెలుగు దేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేలా తీర్పునిచ్చారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం నరసాపురంలో ఆయన సూర్య ప్రతినిధితోమాట్లాడారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ప్రజలు కూటమి వైపు మొగ్గు చూపునట్లు ఆయన తెలిపారు. ఐదేళ్లపాటు వైసీపీ పాలనలో అరాచకం రాజ్యమేలిందని, పన్నుల భారాన్ని సామాన్య మధ్య తరగతి ప్రజలు భరించలేకఅవస్థలు పడ్డారని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని పరిపాలించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనిప్రభుత్వం,ఇసుకనుఅందించలేక పోయిందని, ఇంటింటికి బెల్ట్ షాపులు పెట్టి కల్తీ మద్యాన్ని అధిక ధరలకు అమ్ముకుని సొమ్ముచేసుకున్నారనిఅన్నారు.పెట్రోల్, గ్యాస్, నిత్యవసరాలపై ప్రజలపై అధిక పన్నులు వేసి ఇబ్బందులకు గురిచేసారన్నారు.అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినప్పటికీ ప్రజలు ఆలోచించి రాష్ట్ర భవిష్యత్తు కోసం నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ల నాయకత్వంలోని కూటమికి బ్రహ్మరథం పట్టారన్నారు. నరసాపురం నియోజకవర్గంలో బొమ్మిడి నాయకర్,శ్రీనివాస్‌వర్మలకుఓట్లు వేసి,మద్దతు పలికినప్రజలు,ఉమ్మడిపార్టీలనాయకులు కార్యకర్తలకు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. జూన్4వతేదీనఉమ్మడి అభ్యర్థులు విజయకేతనం ఎగరవేస్తారని నాయుడు తెలిపారు.

# బిజెపి ఎంపీ అభ్యర్థి వర్మకు శుభాకాంక్షలు తెలిపిన 'దేశం' నేతలు

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పార్లమెంట్ బీజేపీ ఎంపి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ విజయాన్ని ఆకాంక్షిస్తు మంగళవారం అయన నివాసంలో నరసాపురం తెలుగుదేశం నేతలు మర్యాదపూర్వకం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.పుష్పగుచ్ఛం ఇచ్చీ శాలువ కప్పి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంపీతో పాటు ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థులంతా విజయం సాధిస్తారని తెలిపారు.నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, జక్కం శ్రీమన్నారాయన, కొల్లు పెద్దిరాజు, అందే రామకృష్ణ, గుబ్బల నాగరాజు, అధికారి అనంతరామారావు తదితరులు కృతజ్ఞతలు తెలిపిన వారిలో వున్నారు.



# పటిష్టంగా ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సాధారణ ఎన్నికల ఓటింగ్ ముగియడంతో ఏలూరు జిల్లాలోని ఏలూరు పార్లమెంటు,ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలన్నింటినీ భారీ పోలీసు భద్రత మధ్య ఏలూరు వట్లురు లోని సర్ సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో భద్రపరిచారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. కృష్ణకాంత్ పాఠక్, ఎస్. ఏ రామన్, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్.పి డి.మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణితదితర ఆయా నియోజకవర్గాలకు చెందిన ఆర్వోలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో మంగళవారం ఉదయం వాటికి సీళ్లు వేశారు. మూడంచల భద్రత వ్యవస్థను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈవీఎంలు నిక్షిప్తం చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద ఇండో టిబేటన్ బోర్డర్ పోలీసు (ఐటీబీపీ) కేంద్ర భద్రతా దళాలు పహారా కాయనుండగా, దాన్ని వెలుపుల వైపు రాష్ట్ర రిజర్వ్‌పోలీస్‌దళాలుబందోబస్తు నిర్వహిస్తాయి. కళాశాల చుట్టుపక్కల మరో బృందం షిఫ్టుల వారిగా విధులు నిర్వహిస్తాయి. ఇలా మూడు అంచల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది కాకుండా 24.7 సీసీ కెమెరాలు నిఘాతో పాటు రికార్డింగ్ కూడా చేస్తాయి.ఓటింగ్ పక్రియ ముగియగానే సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సీల్ చేసిన ఈవీఎంలు,. వీవీప్యాట్‌లు జీపీఎస్ అనుసంధానం చేసిన ట్రాకింగ్ వాహనాలలో ఏలూరు చేరుకోగా వాటిని అభ్యర్థులు వారి ప్రతినిధుల సమక్షంలో లెక్కింపు కేంద్రమైన వట్లురు లోని సర్ సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్‌రూమ్‌లో చేర్చారు. మంగళవారం వాటికి సీళ్ళు వేశారు. వచ్చే నెల జూన్ 4వ తేదిన కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఈవీఎంలు, వీవీప్యాట్‌ల భద్రతపై ఏవైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

# నేడు తలసేమియా వ్యాధిపై అవగాహన

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తల సేమియా భవనంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్ విజయవాడ వారిచే తల సేమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని 15వ తేది బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బివి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నపిల్లల వైద్యనిపుణురాలు, కన్సల్టెంట్ పీడియాట్రిక్ హేమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ వీణ అక్కినేని వస్తున్నారని, తల సేమియా స్క్రీనింగ్, హెచ్ పి ఎల్ సి వంటి రక్త పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. వ్యాధి వచ్చిన తర్వాత బాధపడడం కంటే వ్యాధి రాకుండా ముందస్తు పరీక్షలు చేయించుకుని జాగ్రత్త పడడం ఎంతో ముఖ్యమని, కాబట్టి ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కృష్ణారెడ్డి కోరారు.

# పోలింగుకు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు

## - ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి

**ఎటపాక,మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. 76.51గా పోలింగ్ నమోదయింది.అన్నిపంచాయతీలలోప్రశాంతంగా పోలింగ్ ముగిందని, పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

సూర్య
పశ్చిమ గోదావరి
బుధవారం
15 మే 2024
2

# గురూజీ బురిడీ శ్రీనివాస్‌కి సత్కారం



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియం ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో గురూజీ బురిడీ శ్రీనివాస్ కి సత్కారం చేశారు.ఈ సందర్భంగా వాకర్స్ ప్రముఖులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎంతోమంది స్టేడియం కొచ్చిన ప్రజలకు వాకింగ్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వ్యాయామం ఎలా చేయాలి నడక ఏ విధంగా నడవాలి వివరిస్తూ.. తాను నడుస్తూ పదిమందిని నడిపిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిన బురిడీ శ్రీనివాస్‌ని ఏ ఎస్ ఆర్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సప్ప రవికుమార్,పెరుమల్ల ఉమామహేశ్వరరావు,నట్టి రాంబాబు,పెరుమల్ల శ్రీనివాస్,గొంతిన రామకృష్ణ, చిన్న, నాగరాజు, వరప్రసాద్, రమణ,శంకర్,ప్రసన్న,సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

## నన్ను బలపరిచిన అందరికీ ధన్యవాదాలు : సిపిఐ 'బండి'

**ఏలూరు,మేజర్ న్యూస్:** నన్ను బలపరిచి నాకు మద్దతు ఇచ్చి నాకు ఓట్లేసిన వారికి,నామినేషన్ ముందు నుండి పోలింగ్ నాటి వరకు నాకు మద్దతు ఇచ్చి నన్ను ఆదరించి న వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని ఏలూరు సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ ఎన్నికలలో ధనంను విచ్చల విడిగా అధికార పార్టీ,ప్రతిపక్ష పార్టీ ఓటర్లకు పంచి పెట్టినప్పటికీ నాకు ఓట్లు వేసిన ప్రజలకు నన్ను అభిమానించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పనిచేసే నాకు మీరు చూపించిన ఆదరణ,ఆప్యాయతలు నాలో రెట్టింపు ఉత్సాహాన్ని ఇచ్చిందని,ఆ ఉత్సాహంతో మరింత క్రియాశీలకంగా ప్రజా సమస్యలపై పనిచేస్తానని వివరించారు.

# కైకలూరు నియోజకవర్గంలో ఎవరి ధీమా వారిదే ?





**కైకలూరు,మేజర్ న్యూస్ :** హెూరాహెూరీగా ముగిసిన ఎన్నికల సంగ్రామం కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా భారీ స్థాయిలో తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కైకలూరు రాజకీయం రసవత్తంగా మారింది. మునుపెన్నడు లేని విధంగా ఉద్యోగ రీత్యా విదేశాల్లో ఉంటున్న వ్యక్తులు కూడా జన్మ స్థలానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అక్కడ చిన్నచిన్న సంఘటనలు తప్ప అంతా ప్రశాంతంగానే సాగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిపించిన ఎలక్షన్ కమిషన్, పోలీసు శాఖ విధులు సక్రమంగా నిర్వహించారు. కైకలూరు నియోజకవర్గంలో ఇరువురు అభ్యర్థులు గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల ఫ్యాన్ ప్రభంజనం మరికొన్ని చోట్ల కమలం ప్రభంజనం గెలుపు పై ఎవరి లెక్కలు వారివి? ఓటర్లు ఈసారి ఎవరు వైపు ఉన్నారు. తెలియక తలలు పట్టుకుంటున్న నాయకులు ఇప్పుడు నాయకులు కన్న ఓటర్లు బాగా తెలివిగా వ్యవహరిస్తూ తెరచాటు రాజకీయాలు చేస్తూ ఏ పార్టీ వారు అడిగిన మీకే మా ఓటు అంటూ అయోమయానికి గురి చేస్తున్నారు. ఓటర్లు ఇలా మాట్లాడటంతో ఇరు పార్టీ శిబిరాలలో ఉత్కంఠ నెలకొంది. వైసిపి కార్యాలయంలో అభ్యర్థి దూలం నాగేశ్వరావుని కలిసి అభినందనలు తెలుపుతున్నారు. మరో ప్రక్క కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాసులు కలిసి ధన్యవాదములు తెలుపుతున్న ప్రజలు ఈ ఎన్నికల్లో గెలిచేది మాదే అంటే మాది అంటూ తొడలు కొడుతూ పందాలు కాస్తున్న నాయకులు ధీమాలు వ్యక్తం చేస్తున్నారు. జూన్ 4వ తేదీన తెలిపోతుందిచివరికి నెగ్గేదెవరో తగ్గేదెవరో చూడాలని నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకువెళ్లాలన్నదేప్రజలయొక్క కోరిక అని పలువురు అభిప్రాయం వ్యక్తపరిచారు.

## పరిశీలకులు,పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవిఎంలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో ఎన్నికల ప్రక్రియ అనంతరం ఈవీఎంలు ఏలూరులో సర్ సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ కి చేరుకున్నాయి. జిల్లాలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలలో అత్యధిక,అత్యల్ప స్థాయిలో పోలింగ్ జరిగిన పోలింగ్ స్టేషన్లకు సంబందించిన అంశాలపై అభ్యంతరాలను ఎన్నికల పరిశీలకులు కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఏ రామన్ సమక్షంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. వారి అభిప్రాయాల అనంతరమే ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచేందుకు ఎన్నికల సిబ్బంది చర్యలు తీసుకున్నారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి,ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కె ఖాజావలి ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## పాలకొల్లులో కొబ్బరి దుకాణం దగ్ధం

### - బాధిత వ్యాపారిని పరామర్శించిన ఎమ్మెల్యే నిమ్మల



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక 27వ వార్డులో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో కొబ్బరికాయల దుకాణం దగ్ధమైంది. దుకాణ వర్తకుడు బీరా ప్రభాకర్ రావుకు చెందిన దుకాణంలో ఉన్న సుమారు డబ్బై వేలు కురిడి కాయలు, కొబ్బరికాయలు అగ్నికి బూడిద అయ్యాయి. సుమారు పది లక్షల వరకు నష్టం ఉంటుందని ప్రాథమిక అంచనా. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. పాలకొల్లు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అగ్నిప్రమాద సమాచారం తెలియగానే పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సంఘటన ప్రదేశానికి వెళ్లారు. బాధితుడు ప్రభాకర్ రావు ను పరామర్శించి జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.సాయంఅందేలా చూస్తానంటూ హామీ ఇచ్చారు.

## చిన్న తిరుపతిలో దంచి కొడుతున్న వర్షం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** గ్రామంలోని మంగళవారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది.దీంతో గ్రామంలోని ప్రధాన రహదారులు వర్షపు నీటితో జలమయమయ్యాయి. అలాగే వాతావరణం మారడంతో ఎండ వేడి మి 2 ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. దీంతో డ్రైనేజీలలో చెత్త పెరుకుపోవడంతో వర్షపు నీరు రోడ్లపై పొంగిపొర్లుతున్నాయి.

# డబ్బు కన్నా నమ్మకం ముఖ్యమని తేల్చి చెప్పిన ఓటర్లు

### - కృతజ్ఞతలు తెలిపిన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి, బిజెపి,టిడిపి నేతలు



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: అధికార పార్టీ డబ్బుతో ఓటర్లను కొనుగోలు చేద్దామని విర్రవీగిన ఫ్యాన్ పార్టీ నాయకులకు నియోజకవర్గ ఓటర్లు విజ్ఞతతో ఓటేశారని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. బొలిశెట్టి నివాసం వద్ద మంగళవారం కూటమి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రానికి పోయిన చీడ పోవాలంటే జగన్ను తరిమికొట్టాలని అన్నారు. ప్రత్యర్థి పార్టీలో ఏ ప్రాంతంలో చూసిన ఓటు అడిగే నాయకులు కరువయ్యారని అన్నారు. ఎన్నికల సందర్భంగా పట్టణ ఎస్ఐ సుధాకర్ రెడ్డి వైసిపి కార్యకర్తలా పనిచేసి వైసిపి అభ్యర్థి గంటలు తరబడి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నా చూసి,చూడనట్టు వ్యవహరించారని అలాంటి వారిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ నియోజకవర్గంలోనూ రాష్ట్రంలోనూ కూటమి విజయ దుందుభి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈత కోట తాతాజీ మాట్లాడుతూ పోలింగ్ బూత్‌లో వైసీపీ నాయకులను ప్రజలే స్వచ్ఛందంగా వ్యతిరేకించారని వెంకటరత్నం హాస్పటల్ పక్కన ఉన్న పోలింగ్ బూత్‌లో ఓటర్లను కవ్వించే ప్రయత్నం చేసిన వైసీపీ అభ్యర్థి కొట్టును వెళ్లాలని చెప్పి ఓటర్లు తిరగబడ్డారని అన్నారు.అలంపురం లోనూ, గూడెంలోని పలు ప్రాంతాల్లో వైసీపీ నాయకులు అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.ఓటర్లు నాయకులపై తిరగబడ్డారని అన్నారు.

## అశోక్ నగర్‌సబ్ స్టేషన్ పరిధి లో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు మండలం,నార్త్ - ఏలూరు సెక్షన్ పరిధి లో ఉన్న 33/11కెవి అశోక్ నగర్ సబ్ స్టేషన్ పరిధి లో ఉన్న 11కెవి పతేబాద్ ఫీడర్ కు చెట్ల కట్టింగ్,లైన్లకు మరమ్మతు చేయుటకు గాను తేదీ.15 బుధ వారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.పి.బి నటరాజన్ తెలిపారు. కనుక అశోక్ నగర్ స్టేషన్ పరిధిలో గల పతేబాద్, రైతు బజార్, గంగా చికెన్ సెంటర్ ఏరియా,4 గుళ్ళ సెంటర్, మిలటరీ క్యాంటీన్ రోడ్,మోతేవారి తోట,నమస్తే పార్క్ ఆఫీసు ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఈ ఈ తెలిపారు.

## ఎన్‌డిఎ నేతలకు బొమ్మిడి కృతజ్ఞతలు



**నర్సాపురం,మేజర్ న్యూస్:** జనసేన పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మంగళవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల అనంతరం నాయకర్ గెలుపు తధ్యమని తెలుస్తూ ఉండటంతో ఆయన విజయానికి కృషి చేసిన ప్రముఖులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ మీ అందరి కృషి వల్ల నేను ఎమ్మెల్యే కాబోతున్నాను. మీ త్యాగం గుర్తుంచుకుని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాననిఅన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మీ విజయానికి చిత్తశుద్ధితో పనిచేశామని కార్యకర్తలు నాయకులకు మనం ఎంతో రుణపడి ఉంటామని మురళీకృష్ణ అన్నారు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు తదితరులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నాయకర్ సోదరుడు సునీల్‌ఈ సమావేశాల్లో పాల్గొన్నారు.

## దెందులూరు నియోజకవర్గంలో ఓటేసిన 1,92,901 మంది



**దెందులూరుఏలూరు,మేజర్ న్యూస్:** దెందులూరు నియోజకవర్గంలో 1,92,901 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్,దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.లావణ్య వేణి చెప్పారు. జిల్లాలో సోమవారం పోలింగ్ అనంతరం వట్లూరులోని సర్.సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో పోలింగ్ సిబ్బంది స్ట్రాంగ్ రూమ్ లలో ఈవీఎం లను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.కృష్ణకాంత్ పాఠక్, ఎస్. ఏ రామన్, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్,జిల్లా ఎస్.పి డి.మేరీ ప్రశాంతి సమక్షంలో భద్రపరిచే కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం వరకు జాయింట్ కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. దెందులూరు నియోజకవర్గంలో 86.11 శాతం మేర ఓట్లు పోలయ్యాయన్నారు.ఈవీఎం లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఎన్నికల పరిశీలకులు సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరచడం జరిగిందన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించినందుకు పోలింగ్ సిబ్బందిని జేసీ అభినందించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 16,17 తేదీలలో గురుకులాలలో జూనియర్ ఇంటర్‌లో ప్రవేశాలకు కౌన్సిలింగ్

**ఏలూరు,మేజర్ న్యూస్:** 2024-2025వ సంవత్సరంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులాలలో జూనియర్ ఇంటర్‌లో ప్రవేశాలకు పశ్చిమ గోదావరి జిల్లా లోని బాలురుకు డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం పొలసానిపల్లి పాఠశాల నందు 16వ తేదీన ,బాలికలుకు డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం పొలసానిపల్లి పాఠశాల నందు 17వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహించబడునని జిల్లా సమన్వయ అధికారి యన్.భారతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పెదవేగి,ఆరుగోలను,నరసాపురం గురుకుల పాఠశాలాల్లో చేరేందుకు కౌన్సెలింగ్‌కు డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పొలసానిపల్లి పాఠశాల నందు 16న ఉదయం 9 గంటలకు హాజరుకావాలన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పొలసానిపల్లి, వట్లూరు, ద్వారకతిరుమల,జంగారెడ్డిగూడెం,నూజివీడు గురుకుల పాఠశాలాల్లో చేరేందుకు కౌన్సెలింగ్ కు డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పొలసానిపల్లి పాఠశాల నందు ది. 17న ఉదయం 9 గంటలకు హాజరుకావాలన్నారు. ప్రవేశ పరీక్షలో ర్యాంకులు సాధించిన విద్యార్థులతో ఇప్పటికే ఆన్లైన్ విధానంలో సీట్లు భర్తీ జరిగిందని, మిగిలిన సీట్లు మెరిట్‌తో పాటు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనుగుణంగా సీట్లు భర్తీ చేయబడతాయన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరగు విద్యార్థులు ప్రవేశ పరీక్ష హాల్ టికెట్,ర్యాంక్ కార్డ్,కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు, 5వ తరగతి మార్క్ లిస్ట్, ఆధర్ వెంట తీసుకురావాలన్నారు. బాలురు ఖాళీలు :- ఎస్సి-94, బిసి-10 ,బిసి-సి- 27, ఎస్టి- 6 , ఓసి-3 మొత్తం - 140 బాలికలు ఖాళీలు :- ఎస్సి-97 , బిసి-11 , బిసి-సి- 2 , ఎస్టి-12, ఓసి-0 మొత్తం -122.

# రాజీ మార్గము ద్వారా కేసులు పరిష్కరించుకోవాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ ఏలూరు బార్ అసోసియేషన్ లోని న్యాయవాదులకు వివాద పరిష్కార ప్రత్యామ్నాయం ,ధ్యవర్తిత్వం అంశంపైన ప అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రత్న ప్రసాద్ మాట్లాడుతూ కోర్టులలో కేసులు విపరీతంగా పెరిగి నందున వాటి పరిష్కారం నిమిత్తం ఇరుపక్షాలకు ఆమోద యోగ్యమైన రాజీ ప్రయత్నం చేయుటకు, మధ్యవర్తిత్వం ద్వారా ఇరుపక్షాలకు సమ న్యాయం చేయుటకు న్యాయవాదులు,న్యాయమూర్తులు ఉమ్మడిగా కృషి చేయాల్సి ఉందని అన్నారు. దీనిపైన పూర్తి అవగాహన కల్పించడం కోసం ఈ సదస్సును నిర్వహించామని తెలియజేశారు. కనుక న్యాయవాదులు కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకుని రాజీ మార్గము ద్వారా కేసులను రాజీ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానాల రామకృష్ణారావు,టి.సుబ్బారావు, పి.రత్నరాజు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు, ఏలూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎన్.ఎం.ఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిని తరిమి కొట్టడానికి అధిక సంఖ్యలో వచ్చిన ప్రజలు

### - ఆసుపత్రిలో గాయపడిన వారిని పరామర్శించిన చింతమనేని



**ఏలూరు,మేజర్ న్యూస్:** దెందులూరు నియోజకవర్గంలో జరిగిన పోలింగ్ సందర్భంగా వైసిపి దాడిలో గాయపడి ఏలూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలు గ్రామాలకు చెందిన బాధితులను చింతమనేని ప్రభాకర్ పరామర్శించారు. అధైర్య పడవద్దని,అన్ని విధాల అండగా ఉంటామని బాధిత కుటుంబాలకు ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం సర్వజన ఆసుపత్రి వద్ద మీడియాతో చింతమనేని ప్రభాకర్ మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంతంగా జరపటానికి ఎన్నికల కమిషన్ కూడా ఎంతో కష్టపడాల్సి వచ్చింది. టిడిపి,జనసేన,బిజెపి నాయకులు ఎంతో తెగించి పోరాడారు. నాయకులు,కార్యకర్తలు అందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.ఓటమి భయంతో,బూత్ లు అక్రమించుకోవాలి అని వైసిపి అల్లరి మూకలు చేసిన ఈ దాడులకు సంబంధించి ఎవరైతే బాధితులు ఉన్నారో,వాళ్ళందరికీ వైద్యం విషయంలో కానీ,కుటుంబాలకు ధైర్యం కల్పించే విషయంలో కానీ అన్ని విధాల పూర్తి అండగా ఉంటామని తెలియచేశారు. రాబోయే ఫలితాల్లో వన్ సైడ్‌గా ఫలితాలు రాబోతున్నాయని చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో ఉన్న తెలుగు వారంతా జగన్‌ని తరిమికొట్టాలని తరలివచ్చి ఓటు వేసి వెళ్లారు అలాంటి వాళ్ళందరినీ వాళ్ల రుణం తీర్చుకోలేనిది.ఒక జాతర మాదిరిగా ఇతర రాష్ట్రాల నుంచి దేశాల నుంచి తరలివచ్చి దెందులూరు నియోజకవర్గంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు.

## గిరిజన మహిళపై వైసీపీ నేతల దాడి : కలెక్టర్,ఎస్పి కి ఫిర్యాదు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పోలవరం నియోజకవర్గం వేలేరుపాడు మండలం చిన్న బుర్రతోగు గ్రామంలో సవలం కనకం అనే ఎస్టీ మహిళ పై కొంతమంది వైసీపీ నాయకులుదాడి చేశారు. ఈ విషయాన్ని వేలేరుపాడు ఎస్ఐకి ఫిర్యాదు ఇవ్వగా సాయంత్రం వరకు ఇచ్చిన వారిని స్టేషన్లో కూర్చోబెట్టి ఎటువంటి చర్య తీసుకోలేదు. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టామహేష్ యాదవ్ ఆదేశానుసారం రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు ఆధ్వర్యంలో వేలేరుపాడు మండల ప్రెసిడెంట్ ఆరోవరపు అశోక్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు నోపా శ్రీరాములు,మండల కార్యదర్శి కట్టం రాంబాబు ,పార్టీ సీనియర్ నాయకులు కే వెంకటేశ్వరరావు ,జిఎం రాజు ,సలీం రాములు, శీను, జాగర్లమూడి శ్రీకాంత్ కలసి మంగళవారం కలెక్టర్ ఆఫీసులో పి ఓ, ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్టు ఆంజనేయులు తెలిపారు.

# ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి



**కుక్కునూర్,మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దామచర్ల గ్రామంలో ఉపాధి కూలీలు కూలి పనులకు వెళ్లి పనులు చేస్తూ ఉండగా అకస్మాత్తుగా వారిపై సుమారు 20 మందిపై తేనెటీగలు దాడి చేశాయి వారు పరుగులు తీస్తూ గట్టిగా ఆరు పూలతో గ్రామాల్లో కొందరికి సమాచారం ఇవ్వడంతో గ్రామస్తుల సహాయంతో దగ్గరలోనే అమరవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు తక్షణమే వైద్యం అందించారు వీరిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు.

# ప్రాణం కన్నా.. ఓటు మిన్న

### ధీర వనిత సూర్యకుమారి

### కోట్లాది మంది ఓటర్లకు ఆదర్శం

**ఏలూరు మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా చాటపర్రు గ్రామానికి చెందిన 78 సంవత్సరాల యలమంచలి సూర్యకుమారి అనే ఓటరు పక్షవాతంతో బాధపడుతూ మంచానికి పరిమితం అయ్యారు. కాళ్ళు చేతులు పనిచెయ్యవు. ఇతర కారణాల రీత్యా హెూమ్ ఓటింగ్ విధానం ఉపయోగించుకోక పోయిన కుటుంబ సభ్యుల సహకారంతో ఓటు వేయడానికి ఈనెల 13వ తేదీ సోమవారం పోలింగ్ కేంద్రం 156కు వచ్చి ఓటు వేశారు. ఆరోగ్యం సహక రించడం లేదని,ఎండలో వెళ్లి ఓటస్తే ప్రాణం పోవచ్చని కుటుంబ సభ్యులు ఎంత వారించిన ససేమిరా అని ఓటు వెయ్యకపోతే బ్రతికినా ఏమి ప్రయోజనం అని ధీర వనిత యలమంచలి సూర్యకుమారి స్ట్రెచర్ మీద పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేశారు. సూర్యకుమారి కోట్లాది మంది ఓటర్లకు ఆదర్శమనిఅంటూ ,పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లు ఆమె స్థితిని చూసి ఆశ్చర్యపోయారు .కాగా నెట్టింట ఈ దృశ్యం వైరల్ అవుతుందని డిపిఓ, జిల్లా స్వీప్ నోడల్ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

